క్లుప్తంగా

నీటి ఎద్దడి తలెత్తనీయొద్దు



మాట్లాడుతున్న ఎంపీడీఓ సౌభాగ్యం

నంద్యాల(అర్బన్): వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ సౌభాగ్యం సూచించారు. ఎంపీపీ ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అత్యవసర అంశాలైన ఉపాధి హామీ పథకం, తాగునీరు,విద్యుత్, పశుగ్రాసం అంశాలపై చర్చించారు. భీమవరం, కానాల, పెద్దకొట్టాల, అయ్యలూరు, గుంతనాల, తదితర గ్రామాల్లో నీటి సమస్య ఉందని ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి నీటి వసతి సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లను ఆదేశించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం చేపట్టారు. అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం జరిపించి పుష్పాభిషేకం, మహామంగళ హారతులు ఇచ్చారు. అనంతరం రాహుకాల పూజలు జరిపించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆసీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేపట్టారు. చివరగా నవవిధ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రైలు ఫుట్ బోర్డుపై ప్రయాణం ప్రమాదకరం

నంద్యాల(సిటీ): కదులుతున్న రైలు ఫుట్ బోర్డు, మెట్లపై ప్రయాణం ప్రమాదకరమని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రైలుపై కప్పు, మెట్లు, ఇంజిన్ భాగాలపై ప్రయాణిస్తే ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను నియంత్రించేందుకు సెక్షన్ 156 ప్రకారం ప్రమాదకర ప్రయాణం చేసిన వారికి 3 నెలలు జైలు, రూ.500 జరిమానా విధిస్తారని పేర్కొన్నారు.

ఎన్నికలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

శిరివెళ్ల: ఎన్నికలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ షర్ఫుద్దీన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 22 మంది రౌడీ షీటర్లు, మరో 20 మంది అనుమానితులున్నారన్నారు. షీటర్ల కదలికపై నిరంతరం నిఘా ఉందన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలను నియమిస్తామని చెప్పారు. సీఐ చంద్రబాబు, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రుద్రవరం: ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని శిరివెళ్ల సీఐ చంద్రబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నకంబలూరు మెట్ట వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వాహనాల్లో అనుమతులు,రశీదులు లేకుండా నగదు,ఇతర వస్తువులు తరలించరాదని చెప్పారు. ఏఎస్ఐ శోబన్ బాబు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నంద్యాల(అర్బన్): ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విద్యుత్ స్తంభాల ఆధునీకరణలో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి 12గంటల వరకు పట్టణంలోని డి1, డి2, డి3 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈలు నాగరాజు, రామయ్య, రవి శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాతముచ్చుమర్రిలో హోమాలు



పగిడ్యాల: మండలంలోని పాత ముచ్చుమర్రిలో నూతనంగా నిర్మించిన సీత, రామ, లక్ష్మణ, ఆంజనేయ, వాల్మీకి మహర్షి ఆలయాల ప్రతిష్ఠోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో అభిషేక హోమాలు నిర్వహించారు. పూజల్లో డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ ఉషారాణి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన



ప్రచారంలో శిల్పా రవి, ఇసాక్‌బాషాకు హారతి ఇస్తున్న మహిళలు



బిల్లలాపురంలో ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న శిల్పా రవి

నంద్యాల(వ్యవసాయం): సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఆ పాలనను కొనసాగించుకోవాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు హరిజనపేట, పీవీ నగర్‌లో పర్యటించారు. కాలనీ మహిళలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికి హారతులు పట్టి, వీర తిలకం దిద్దారు. వారు మాట్లాడుతూ హరిజనవాడ, పీవీనగర్‌ను రూ.3.20 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలో సంక్షేమం, అభివృద్ధి ఇంత గొప్పగా జరిగిందంటే అది వైఎస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదని, అలాంటి నాయకుడి మాటలు నమ్మొద్దని కోరారు. ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన జగనన్నకు చంద్రబాబు ఉన్న తేడాను గమనించాలని విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల కోసం శిల్పా సహకార్ ఏర్పాటు చేసి 10శాతం ఇస్తున్నామని,ఓర్వలేని టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిలిపివేయించారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, ఎస్ఎండీ రఫీ, మార్కెట్‌యార్డు చైర్మన్ నాగన్న, జేసీఎస్ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, మునెయ్య, కన్నమ్మ, తిమ్మరాజు, జనార్దన్, ఓబులేసు, శివపార్వతి, సూరి, ఎర్రన్న, బాబు, అర్జున్, బడెన్న, నాగస్వామి, శేఖర్, మధుబాబు, జయకుమార్, సతీష్, పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్నాశేషయ్య పాల్గొన్నారు.

అబద్ధాల కోరు చంద్రబాబు

నంద్యాల(అర్బన్): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పచ్చి అబద్ధాలకోరు అని ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని బిల్లలాపురం, అబాండం తండా, స్కంద కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిల్లలాపురంలో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చలేదని, మరోమారు ప్రజలను మోసగించేందుకు రంగురంగుల మేనిఫెస్టోతో దత్తపుత్రుడు, మోదీతో కలిసి వస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. బిల్లలాపురం సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీరాములు, మద్దిలేటి, చిన్న రామకృష్ణారెడ్డి, చిన్నసుబ్బరాయుడు, చిలకల రంగయ్య, శేషిరెడ్డి, శంకర్‌రెడ్డి, అబాండం తండా నాయకులు బాలవెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, హరినాథరెడ్డి, సుబ్బరాయుడు, నాగేశ్వరరావు, శంకర్‌నాయక్, బాలానాయక్, భీమానాయక్, లచ్చురామ్‌నాయక్, వెంకటనాయక్, ప్రహ్లాద, స్కంద కాలనీ నాయకులు రామాంజనేయులు, ఇదయతుల్లా, ఫరూక్‌బాషా, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు విజయశేఖర్ రెడ్డి, పురుషోత్తమరెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, బసవేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో శిల్పా మోహన్‌రెడ్డి



ఆర్.జంబులదిన్నెలో భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బీజేపీ కార్యకర్తలు

నంద్యాల(అర్బన్): పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్‌కు చెందిన 30 టీడీపీ కుటుంబాలు శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వార్డు ఇన్‌చార్జి రమణ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిమ్మా నాగన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి మోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సికిందర్, జమృత్, రుక్సానా, బీబీ, ఫోజియా పాల్గొన్నారు.

బీజేపీ నుంచి..

ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.జంబులదిన్నె గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆళ్లగడ్డ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో బీజేపీ కార్యకర్తలు శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామానికి చెందిన బాలసుబ్రహ్మణ్యం, కుమార్ రాముడు, గురుమూర్తి, గంగాధర్, వినోద్, సంజప్ప, వెంకటేష్, నరసింహ, పుల్లయ్య, చిన్న పుల్లయ్య, ప్రసాద్, పవన్‌లతో పాటు మరో 50 కుటుంబాలు పార్టీలో చేరారు. ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఆవుల రాఘవేంద్రారెడ్డి, నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ అందజేత

వెలుగోడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెనరా బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ.28,750 విలువ చేసే స్పోర్ట్స్ కిట్‌ను శుక్రవారం అందజేశారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ నూన్సవత్ సూర్యదేవా నాయక్ సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రవిశంకర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



బుక్కాపురంలో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ, బీఎస్ఎఫ్ జవాన్లు

మహానంది: మహానంది, గోపవరం, బుక్కాపురం గ్రామాల్లో శుక్రవారం బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ నాగేంద్రప్రసాద్ సూచించారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, బెదిరించినా తమకు సమాచారం అందించాలన్నారు.

ఇంటర్‌లో మంచి ఫలితాలు



షాహిన్



రాజాహుసేన్



ఇమ్రానా



స్రవంతి



వసంతి



జబీన్



సుమయ



కాసేశ్వరి



శశికళ



సంధ్యారాణి



లక్ష్మీనరసింహ



ఇంద్రావతి



రామేశ్వరప్ప

గోస్పాడు: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కస్తూర్బా విద్యాలయం వంద శాతం ఉత్తీర్ణతతో మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరంలో 26 మందికి 26 మంది ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరంలో 15 మందికి 15 మంది పాసయ్యారు. దీంతో పాఠశాలలో మొదటి సంవత్సరంలో బైపీసీ విద్యార్థిని షేక్ షాహిన్ 402 మార్కులతో, రెండవ సంవత్సరంలో కాసేశ్వరి బైపీసీలో 953 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. మోడల్ స్కూల్లో మొదటి సంవత్సరంలో 87 మందికి 72 మంది ఉత్తీర్ణత సాధించి 83 శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరంలో 89 మంది హాజరై 89 మంది పాసయ్యారు. ఫస్టియర్ ఎంపీసీలో రాజాహుసేని 463 మార్కులు, సెకండియర్ ఎంపీసీలో బాలిక సుమయ్య 971 మార్కులు సాధించారు. స్థానిక జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 71 మందిలో 60 మంది ఉత్తీర్ణులై 85 శాతం సాధించగా, రెండో సంవత్సరంలో 64 మంది హాజరై 62 మంది ఉత్తీర్ణులు కాగా 97 శాతం ఫలితాలు సాధించారు. ఇక్కడ మొదటి సంవత్సరం బైపీసీలో 405 మార్కులతో ఇమ్రానా, రెండో సంవత్సరం ఎంపీసీలో 967 మార్కులు తెచ్చుకున్నారు. దీబగుంట్ల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 74 మంది హాజరై 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 53 శాతం ఫలితాలు సాధించారు. అలాగే రెండో సంవత్సరంలో 63 మంది విద్యార్థులు హాజరై 57 మంది ఉత్తీర్ణత సాధించగా 90 శాతం సాధించారు. ఫస్టియర్ బైపీసీలో స్రవంతి 413 మార్కులు, సెకండియర్ బైపీసీలో వాసంతి 934 మార్కులు సాధించింది.

రుద్రవరం: స్థానిక తువ్వపల్లె తిప్పమీదున్న ఏపీ మోడల్ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. రెండవ సంవత్సరంలో 29 మంది ఉండగా 19 మంది, మొదటి సంవత్సరం 57 మంది ఉండగా 32 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరం బైపీసీలో శశికళ 917 మార్కులు సాధించింది. సీహెచ్ దివ్య 864, ఎంపీసీలో వంశీ 816, సీఈసీలో మహీధర్‌యాదవ్ 828, జూనియర్ సీఈసీలో సంధ్యారాణి 452, బైపీసీలో శరణ్య 391 మార్కులు సాధించారు. అలాగే స్థానిక కేజీబీవీలో ఇంటర్ రెండవ సంవత్సరంలో 16 మంది అమ్మాయిలు ఉండగా వారిలో 11 మంది, మొదటి సంవత్సరంలో 16 మందికి 8 మంది ఉత్తీర్ణులయ్యారు.

శిరివెళ్ల: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలో యర్రగుంట్ల జీటీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 68 శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 75 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణులయ్యారు. మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరంలో 62 మంది పరీక్షలు రాయగా 53 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 50 మందికి 20 మంది పాసయ్యారు. సెకండియర్ ఎంపీసీలో లక్ష్మీనరసింహ 916 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో బైపీసీలో ఇంద్రావతి 896 మార్కులు, ఎంపీసీలో రామేశ్వరప్ప 889 మార్కులు సాధించారు.

మోడల్ స్కూల్‌లో 42 శాతం..

స్థానిక మోడల్‌స్కూల్‌లో సెకండియర్‌లో 17 మందిలో 7 మంది పాసయ్యారు. సీఈసీలో కె.వీరభద్ర ఆచారి 724 మార్కులు, ఎంపీసీలో మధుమానస 631 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 21 మందిలో 8 మంది పాసయ్యారు. ఎం.శాంతిమణి సీఈసీలో 369 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి వివరించారు.



బి.కళ్యాణి



ఎం. మధులత



వీరభద్ర ఆచారి



కె.మధుమానస

ఉయ్యాలవాడ : ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కస్తూర్బా కళాశాల 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ అంజనమ్మ శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ 23 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా 16 మంది పాసయ్యారన్నారు. ఎంపీసీలో 782 మార్కులు సాధించి బి.కళ్యాణి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. మొదటి సంవత్సరంలో 24 మంది హాజరై 10 మంది ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీలో ఎం. మధులత 366 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని వివరించారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా



సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజ్ఞ కళాశాల విద్యార్థులు



ప్రవల్లికను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ హేమలతారెడ్డి



కార్తీక: 970/1000



అశ్విని: 968/1000

ఆళ్లగడ్డ: ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల యాజమాన్యాలు అభినందించాయి. ప్రజ్ఞ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ హేమలతారెడ్డి తెలిపారు. సీఈసీలో ప్రవల్లిక వెయ్యికి 967 మార్కులు సాధించిందని, జూనియర్ ఎంపీసీలో మౌనిక 470కి 460 మార్కులు సాధించిందని చెప్పారు. కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో ఎంపీసీలో కార్తీక 970, అశ్విని 968, బైపీసీలో అజయ్ ప్రవీణ్ 965, రషీద 954, సుదశ్రీ 954 మార్కులు సాధించగా జూనియర్ విభాగం ఎంపీసీలో మోహిద్దీన్ 457, జ్యోతి 454, బైపీసీలో రాజేశ్వరి 420, షరీఫ్ 392, సీఈసీలో దీప్తి 455, ధరణి 438 మార్కులు సాధించారు.

జగనన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



ఎమ్మెల్యే గంగుల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మర్రిపల్లెవాసులు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ: జగనన్న అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. రూరల్ మండలం మర్రిపల్లె గ్రామంలో శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పతి గడపకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నవరత్నాల పథకాల ద్వార ప్రతి ఇంటికి రూ. లక్ష నుంచి రూ.6 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించాలని, అందులో భాగంగా తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా పోచాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొశెట్టి నాగేశ్వర్‌రావు, నాయకులు భూమా కిషోర్‌రెడ్డి, గ్రామ నాయకులు తులసి, ప్రభాకర్, అశోక్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

మర్రిపల్లె గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుడు పత్తి తులసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పత్తి ప్రభాకర్‌తో పాటు మరో 20 కుటుంబాలు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

జగనన్న పాలనలో అర్హులందరికీ పథకాలు



వీరారెడ్డిపల్లెలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న గంగుల సారికారెడ్డి

శిరివెళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గంగుల సారికారెడ్డి అన్నారు. శుక్రవారం వీరారెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో 330 మంది పొదుపు మహిళలకు రూ.1.17 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. నాడు-నేడు కింద రూ.1.22 కోట్లతో జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. టీడీపీ పాలనలో ఇంత అభివృద్ధి జరిగిందా అని గ్రామస్తులను ప్రశ్నించారు. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మందాల రాధిక, ఉప సర్పంచు వినోద్ రెడ్డి, గ్రామ నాయకుడు మందాల శివారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, మండల కోశాధికారి వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్ఠి, సొసైటీ డైరెక్టర్ అన్నపురెడ్డి శివనాగిరెడ్డి, నాయకులు శ్రీనివాసులరెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం



చందలూరులో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్ రెడ్డి

రుద్రవరం: ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకునేందుకు అందరూ శ్రమించాలని ఏపీ జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని మందలూరు, నక్కలదిన్నె, చందలూరు, చిలుకలూరు, పేరూరు, బీ.నాగిరెడ్డిపల్లె, మాచినేనిపల్లె గ్రామాల్లో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని ఈ సమయంలో కలిసికట్టుగా ఉండి జగనన్న చేసిన మేలును ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించి రాష్ట్రంలో జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేస్తే ఇంతకంటే మెరుగైన పథకాలు అందించడంతో పాటు గ్రామాలను అభివృద్ధి బాట పట్టిస్తారని ప్రజలకు వివరించాలని చెప్పారు. చంద్రబాబు మోస పూరిత మాటలు నమ్మవద్దని ఇచ్చిన మాటపై నిలబడే జగనన్నను ఆదరించాలని కోరారు. విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల జయసింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ గోపిరెడ్డి పుల్లారెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పిస్తున్న ఆలయ సిబ్బంది, ఈఓ దంపతులు

శ్రీశైలంటెంపుల్: ఈ నెల 26న అమ్మవారికి కుంభోత్సవం నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో పూజాదికాలు జరిపించారు. అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు దంపతులు, ఏఈఓ హరిదాసు, స్వామివారి ఆలయ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి



ఆర్టీసీ బస్టాండ్ వద్ద అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

నంద్యాల(సిటీ): సార్వత్రికల ఎన్నికల్లోఓటు హక్కును ప్రతి ఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మే 13న మన జిల్లాలో పోలింగ్ నిర్వహిస్తామన్నారు. పోలింగ్ శాతం పెరిగేలా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటిస్తున్నందున ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఓటును సద్వినియోగం చేసుకోవాలని స్థానికులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

వాహనాల తనిఖీ

కోవెలకుంట్ల: స్థానిక జమ్మలమడుగు చౌరస్తాలో శుక్రవారం ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, జమ్మలమడుగు తదితర ప్రాంతాలవైపు వెళ్లే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలను అతిక్రమించొద్దని సూచించారు.